TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 39 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ మంగళవారం.02.09.2025 పేజీలు : 8, వెల:రూ.2.00




# రెండ్రోజుల్లో వరద నష్టం నివేదిక



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: భారీవర్షాలు, వరదలతో ఇటీవల దెబ్బతిన్న రోడ్లు, భవనాలు, చెరువులు, కుంటలకు మరమ్మతులు చేపట్టాలనీ, విద్యుత్ సబ్‌స్టేషన్ల పునర్నిర్మాణ పనుల్ని వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాష్ట్ర విపత్తు ఉపశమన నిధులు (ఎస్డీఆర్‌ఎఫ్) ఉన్నా నిబంధనల ప్రకారం వాటిని ఖర్చు చేయడంలో ఎందుకు అలసత్వం చూపుతున్నారంటూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గతేడాది ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో వర్షాలతో తీవ్ర నష్టం వాటిల్లినా, కేంద్రం అందించిన సహాయ సహకారాలపై ఆరా తీశారు. ఆ సమయంలో కేంద్రం ప్రకటించిన మేరకు హామీలు నెరవేర్చలేదని అధికారులు వివరించారు. ప్రస్తుతం వ్యవసాయ, పశు సంవర్ధక, నీటిపారుదల, ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్, గ్రామీణ నీటిసరఫరా, వైద్యారోగ్య, విద్యుత్ శాఖల పరిధిలో వాటిల్లిన నష్టంపై రెండ్రోజుల్లో సమగ్ర నివేదికలు రూపొందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. వీటిని తీసుకొని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతత్వంలోని బందం ఈ నెల నాలుగో తేదీ ఢిల్లీలో కేంద్ర మంత్రులను కలిసి అందజేయాలని దిశానిర్దేశం చేశారు. భారీ వర్షాలు, వరదలతో వాటిల్లిన నష్టాలపై ముఖ్యమంత్రి సచివాలయంలో సోమవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు.

వరదలతో రాష్ట్రవ్యాప్తంగా 257 చెరువులు, కుంటలకు గండి పడిందని అధికారులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దష్టికి తీసుకొచ్చారు. ఇందుకు సీఎం స్పందిస్తూ చిన్న నీటి పారుదల విభాగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారనీ, ఆర్‌ఆర్‌ఆర్, ప్రధానమంత్రి క్రిషి సంచారు యోజన, ఇతర కేంద్ర ప్రాయోజిత పథకాలను వినియోగించుకొని చిన్న నీటి వనరులకు మరమ్మతులు, పునరుద్ధరణ పనులు చేపట్టాలని సూచించారు. గతంలో నీటి వినియోగదారుల సంఘాల ఆధ్వర్యంలో చెరువులు, కుంటలు, ప్రాజెక్టులు, డిస్ట్రిబ్యూటరీల వారీగా సంఘాలు ఉండేవని గుర్తుచేశారు. నీటి వినియోగదారుల సంఘాలకు సంబంధించిన నిబంధనలు పరిశీలించి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి, ప్రస్తుత పరిస్థితులకు తగ్గట్టుగా నూతన ప్రతిపాదనలతో నివేదిక సమర్పించాలని ఆదేశించారు. దానిపై మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు.

ప్రాథమిక అంచనా ప్రకారం రాష్ట్రంలోని 82 మండలాల్లో 2.36 లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని వ్యవసాయ శాఖ అధికారులు వివరించారు. దీనిపై రెండ్రోజుల్లో పూర్తి వివరాలతో సమగ్ర నివేదిక ఇస్తే, కేంద్రం దష్టికి తీసుకెళతామని సీఎం తెలిపారు. అన్ని శాఖల నుంచి వరద నష్టాల అంచనాలు తెప్పించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకష్ణారావుకు సీఎం సూచించారు.

చెంగిచర్ల, జియాగూడ, అంబర్‌పేట స్లాటర్‌హౌస్‌ల్లో హలాల్, జట్కా సక్రమంగా జరిగేలా చూడాలనీ, అధునాతన యంత్రాలు వాడేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న నూతన వైద్య కళాశాలలు, నర్సింగ్ కళాశాలలు, ఆస్పత్రుల భవనాల పనులు వేగవంతం చేసి, ప్రారంభోత్సవ తేదీలు నిర్ణయించాలని ఆ శాఖ కార్యదర్శిని ఆదేశించారు. కామారెడ్డి, ఆదిలాబాద్, రాజన్న-సిరిసిల్ల, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాల కలెక్టర్లతో మాట్లాడి అక్కడి పరిస్థితులపై ఆరా తీశారు. సహాయక పనులు వేగవంతం చేయాలనీ, పరిహారాలు వెంటనే విడుదల చేయాలని చెప్పారు.

అన్ని శాఖలు ఎస్డీఆర్‌ఎఫ్ నిధులను సక్రమంగా వినియోగించడంతో పాటు సకాలంలో వినియోగితా పత్రాలు (యూసీ) సమర్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. విపత్తు సమయాల్లో స్పందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సొంతంగా ఏర్పాటు చేసిన ఎస్డీఆర్‌ఎఫ్ దళాలు వరదల సమయంలో మెరుగైన సేవలు అందించడంపై సీఎం అభినందనలు తెలిపారు. భారీ వర్షాల సమయంలో 42 ఆపరేషన్లల్లో పాల్గొని 217 మందిని ఎస్డీఆర్‌ఎఫ్ సిబ్బంది రక్షించారని తెలిపారు. ఆ సిబ్బందికి మరింత మెరుగైన శిక్షణ, నైపుణ్యాలు అందేలా చూడాలని రాష్ట్ర అగ్నిమాపక, విపత్తు స్పందన, పౌర సహాయక విభాగం డైరెక్టర్ జనరల్ నాగిరెడ్డికి సీఎం సూచించారు. మారుతున్న వాతావరణ పరిస్థితులతో ముందు అకాల వర్షాలు, వరదలు ఎక్కువగా వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు అప్రమత్తంగా ఉండాలనీ, క్షేత్ర స్థాయిలో సహాయక చర్యలు పర్యవేక్షించాలని చెప్పారు. ప్రస్తుతం వర్షాలకు తీవ్రంగా దెబ్బతిన్న జిల్లాల్లో పనులకు కంటెంజెంట్ నిధుల నుంచి ఒక్కో జిల్లా కలెక్టర్‌కు రూ.10 కోట్లు, సాధారణ నష్టం వాటిల్లిన జిల్లా కలెక్టర్లకు రూ.5 కోట్ల చొప్పున నిధులు విడుదల చేస్తామన్నారు. సమీక్షలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీతక్క, జూపల్లి కష్ణారావు, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వాకాటి శ్రీహరి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకష్ణారావు, ముఖ్యమంత్రి ముఖ్యకార్యదర్శులు వి.శేషాద్రి, కె.ఎస్.శ్రీనివాసరాజు, సీఎం ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్‌రెడ్డి, సీఎం కార్యదర్శి కె.మాణిక్‌రాజ్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, డీజీపీ డాక్టర్ జితేందర్, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియాతో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వృత్తులను కబలిస్తున్న మార్వాడీలు




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో విశ్వకర్మ వృత్తులను మార్వాడీలు కబలిస్తున్నారని తెలంగాణ విశ్వకర్మ వృత్తిదారుల సంఘం ఆందోళన వ్యక్తం చేసింది. విశ్వకర్మలకు ఉపాధి భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. సోమవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆ సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం కూరెళ్ళ నరసింహ చారి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన వృత్తి సంఘాల రాష్ట్ర నాయకులు లెల్లెల బాలకృష్ణ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వృత్తిదారులను చిన్న చూపు చూస్తున్నాయని విమర్శించారు. మార్వాడీల నుంచి ఎదురౌతున్న పోటీని తట్టుకునేందుకు విశ్వకర్మ వృత్తిదారుల కార్పొరేషన్ ఏర్పాటు చేసి వచ్చే బడ్జెట్లో రూ.500 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఆధునిక యంత్ర పరికరా లను 90శాతం సబ్సిడీతో అందించాలనీ, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలనీ, మరణిం చిన వృత్తిదారుల కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ వృత్తి దారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాళ్లబండి కుమారస్వామి, ఉపాధ్యక్షులు సుంకోజు యాదగిరిచారి. గుంటోజు భీష్మచారి, పోలోజు శ్రీహరి. తాటోజు రవీంద్రాచారి, మెరుగోజు.సత్యనారాయణ చారి, శ్రీరామోజు ఆంజనేయులు చారి, వెలమలపల్లి వెంకటాచారి, శానగోండ వెంకటాచారి, కోటేశ్వరచారి, బ్రహ్మాచారి, జగదీశ్వర చారి తదితరులు పాల్గొన్నారు

## మండలిలో కాళేశ్వరం రభస




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్ర శాసనమండలిలో సోమవారం రభస చోటుచేసుకుంది. సభా వ్యవహారాలు జరుగుతుండగానే బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి కూర్చున్న పోడియంను చుట్టుముట్టారు. శాసనసభలో కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణను సీబీఐకి అప్పగించడంపై నిరసిస్తూ ఎమ్మెల్సీలు ఆందోళనకు దిగారు. కమిషన్ రిపోర్టు కాపీలను చించి చైర్మెన్ వైపు విసిరారు. నినాదాలు చేశారు. ఒకవైపు చైర్మెన్ నివారించే ప్రయత్నం చేసినా పోడియం వద్దే నిరసన తెలిపారు. తమ తమ సీట్లే దగ్గరే నిరసన తెలియజేయాలని చైర్మెన్ కోరినా బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు పట్టించుకోలేదు. అక్కడి నుంచి ప్రదర్శనగా అసెంబ్లీ ప్రాంగణం నుంచి బయటకు వెళ్లిపోయారు. అప్పటికే సభలో ఆయా బిల్లులను ప్రవేశపెట్టేందుకు వచ్చిన మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్సీలు , బీఆర్ఎస్ ఎమ్మెల్సీల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ఇరుపక్షాలు వాదనకు దిగడంతో సభలో గందరగోళం నెలకొంది. 'రాహుల్‌కు సీబీఐ వద్దు..రేవంత్‌కు సీబీఐ ముద్దు' అంటూ నినాదాలు చేశారు బీఆర్ఎస్ సభ్యుల తీరుపై మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. పోడియం వద్దకు రావొద్దని, కేటాయించిన స్థానాల్లోనే నిరసన తెలపాలని సూచించారు. అయినా పట్టించుకోకపోవడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీల నిరసనల మధ్యే మంత్రులు బిల్లులను సభలో ప్రవేశపెట్టారు.

## వర్షపాతం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్





సీఎం రేవంత్ రెడ్డి తో వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదల వలన జరిగిన ప్రాణ-ఆస్తి నష్టాలను క్షేత్రస్థాయిలో సమగ్రంగా అంచనా వేసి తక్షణం నివేదికలు సమర్పించాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం హైదరాబాద్ సచివాలయం నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం వరద నష్టం పై సమీక్షించారు. ఈ సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. జిల్లాల కలెక్టర్లతో నేరుగా మాట్లాడిన ముఖ్యమంత్రి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణ సహాయ చర్యలు చేపట్టాలని, పంట నష్టం, ఇళ్ల దెబ్బతినడం, రహదారులు, చెరువులు, వంతెనలకు జరిగిన నష్టాలను విభాగాలవారీగా ఖచ్చితంగా లెక్కించి సమర్పించాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వానాకాలం జిల్లాలో భారీ వర్షాల వలన జరిగిన ఆస్తి, ప్రాణ నష్టాలను క్షేత్రస్థాయిలో సర్వే చేసి, అంచనా నివేదికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. రెవెన్యూ, విద్య, వైద్య, వ్యవసాయ, పశుసంవర్ధక, పంచాయతీ రాజ్, ఆర్ / బి, ఆర్డబ్ల్యుఎస్, మత్స్య, విద్యుత్ తదితర శాఖల అధికారులందరూ ఎస్‌డిఆర్‌ఎఫ్ నిబంధనలకు అనుగుణంగా రేపటిలోగా రిపోర్టులు సమర్పించాలని సూచించారు. వరదల వల్ల నిరాశ్రయులైన కుటుంబాల కోసం తాత్కాలిక శిబిరాలను ఏర్పాటు చేసి, అక్కడ అవసరమైన ఆహారం, తాగునీరు, వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా నదులు, వాగుల వద్దకు వెళ్లకుండా గ్రామస్థాయిలో అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇప్పటికే జిల్లాలో ఇప్పటివరకు దెబ్బతిన్న రహదారులు, వంతెనలు, భవనాలు రిపోర్టులను అధికారులు కలెక్టర్‌కు నివేదించారు. అలాగే పంటలు మునిగిన ప్రాంతాలను త్వరితగతిన సర్వే చేసి, రైతులకు అందే సహాయానికి సంబంధించి అంచనాలను సమర్పించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, బైంసా సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

## మహిళల అభివృద్ధిలో తెలంగాణ రోల్ మోడల్



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణను రోల్ మోడల్‌గా నిలిపేందుకు తమ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం ప్రజాభవన్‌లో మహిళలకు సంచార చేపల విక్రయ వాహనాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలను చూసేందుకు దేశంలోని అన్ని రాష్ట్రాల వారు తెలంగాణకు వచ్చే పరిస్థితిని కల్పిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలోని 46 వేల చెరువుల్లో చేప పిల్లల పెంపకానికి రూ.122 కోట్లు విడుదల చేశామని తెలిపారు. రాబోయే రోజుల్లో చేప, రొయ్య పిల్లల పెంపకం బాధ్యతలను స్వయం సహాయక సంఘాల మహిళలకు అప్పగిస్తామనీ, ప్రభుత్వం ఆ మేరకు కార్యాచరణ రూపొందిస్తున్నదని చెప్పారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు వారితో సోలార్ పవర్ ప్లాంట్‌లు ఏర్పాటు చేయించి, ప్రభుత్వమే వారి నుంచి విద్యుత్ కొనుగోలు చేసి ఆదాయం సమకూర్చే కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. హైదరాబాద్ మహానగరంలో మహిళల చేత పెద్ద ఎత్తున వ్యాపారం చేయించే ఆలోచనలో ప్రభుత్వముందని తెలిపారు. ఐదేండ్లలో రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నామని వివరించారు.

## అంతర్జాతీయ స్థాయిలో 'బతుకమ్మ'కు మరింత ఖ్యాతి



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: అంతర్జాతీయస్థాయిలో బతుకమ్మ పండుగకు మరింత ఖ్యాతి తీసుకొస్తామని రాష్ట్ర పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు. విదేశీ పర్యటకులను ఆకర్షించేలా రియోకార్నివాల్ తరహాలో పలు కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. దసరా పండుగను పురస్కరించుకుని బతుకమ్మ ఉత్సవాలను వరంగల్ జిల్లా వేయి స్థంభాల గుడిలో ప్రారంభిస్తామన్నారు. అందుకు సంబంధించిన షెడ్యూల్‌ను మంత్రులు కొండా సురేఖ, ధనసరి అనసూయ సీతక్కతో కలిసి సోమవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఆయన విడుదల చేశారు. అనంతరం 'చాంప్-2025, బతుకమ్మ సావనీర్'ను ఆవిష్కరించారు. అనంతరం జూపల్లి విలేకర్లతో మాట్లాడారు. తెలంగాణ పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతున్నామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రాన్ని దేశ ప్రజలు అమితగా ఇష్టపడేలా నూతన పర్యాటక విధానాన్ని తీసుకొస్తామని వివరించారు. దేశీయ, అంతర్జాతీయ పర్యాటకుల్ని ఆకర్షించడంలో రాష్ట్రాన్ని ముందువరసలో నిలబెడతామని తెలిపారు. పర్యాటకం, తెలంగాణ సంస్కృతి ఈ రెండింటి మేళవింపుగా మిస్ వరల్డ్ ఈవెంట్‌ను విజయవంతంగా నిర్వహిస్తామన్నారు. తెలంగాణ పండుగల విశిష్టత, మన సంస్కృతి అంతర్జాతీయ పర్యాటకులకు తెలిసేలా పలు కార్యక్రమాలను ఏర్పాటు చేస్తామని వివరించారు. ప్రకృతిని గొప్పగా ఆరాధించే ఉత్సవం బతుకమ్మ అనీ, రకరకాల పూలను ఒక్కచోట అలంకరించి బతుకమ్మగా కొలవడం మన ప్రత్యేకత అని గుర్తు చేశారు. పూలతో చేసే ఈ పండుగ ప్రపంచంలో మరెక్కడా లేదని తెలిపారు. 'బతుకమ్మ కేవలం ఒక పండుగ కాదు ఇది తెలంగాణ ఆత్మ గీతం' అని చెప్పారు. ప్రకృతి, పర్యావరణం, పూలతో మన బంధాన్ని ప్రతిబింబించేలా బతుకమ్మ సంబరాలను నిర్వహిస్తామన్నారు. ప్రతి తెలంగాణవాసి గుండెల్లో పూల పరిమళంలా నిలిచేలా ఉత్సవాలను చేస్తామని తెలిపారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని పెంచిన బతుకమ్మ అని గుర్తు చేశారు. బ్రెజిల్‌లో ప్రతియేటా ఘనంగా నిర్వహించే 'రియో కార్నివాల్' తరహా కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనుందని తెలిపారు. బ్రెజిల్ పర్యాటక రంగానికి 'రియో కార్నివాల్' గ్లోబల్ ఐడెంటిటీ ఎలా ఇచ్చిందో, బతుకమ్మ పండుగ కూడా తెలంగాణ టూరిజానికి అలాంటి బ్రాండ్ ఐడెంటిటీ ఇస్తోందని ఆయన ఆకాంక్షించారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ బతుకమ్మ పండుగను వరంగల్‌లో పెద్ద ఎత్తున నిర్వహిస్తామన్నారు. మహిళలకు ఎంతో ఇష్టమైన పండుగ బతుకమ్మ అని చెప్పారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ బీఆర్ఎస్ ఉనికి ప్రమాదంలో పడిన ప్రతిసారీ తెలంగాణ సెంటిమెంట్‌ను రెచ్చగొడుతుందని విమర్శించారు. రెండు వందల బతుకమ్మ చీరలిచ్చి బీఆర్ఎస్ నేతలు వందలసార్లు ప్రచారం చేసుకున్నారని విమర్శించారు.

# ఇందిరమ్మ ఇల్లుపై విచారణ జరపాలనీ కలెక్టర్ కు వినతి.



వినతి పత్రం ఇస్తున్న మహిళలు

జగిత్యాల అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 1 జిల్లా కలెక్టరేట్ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో, అర్హులకు డబుల్ బెడ్ రూమ్, ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడంలో అధికారులు జాప్యం చేస్తున్నారని, ఇళ్లు ఉన్నవారికే ఎక్కువగా కేటాయిస్తున్నారని 35వ వార్డు మాజీ కౌన్సిలర్ జయశ్రీ ఆరోపించారు. ఎంక్వైరీ పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని, కలెక్టర్ సత్యప్రసాద్ ఇందిరమ్మ ఇళ్లపై విచారణ జరిపి, అనర్హులను తొలగించి అర్హులకు కేటాయించాలని ఆమె వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

# కోమటి కొండాపూర్ నుండి ఇబ్రహీంపట్నం బస్సు ప్రారంభం,



బస్సును ప్రారంభించిన మహిళా సంఘ సభ్యులు కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 1: ఈరోజు నుంచి కోమటి కొండాపూర్ నుండి ఇబ్రహీంపట్నం వరకు నూతనంగా బస్సు నడపడం జరిగింది., కోమటి కొండాపూర్ ప్రజల కోరిక మేరకు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు చొరవతో కోమటికొండాపూర్ నుండి ఇబ్రహీంపట్నం వరకు బస్సు ట్రిప్పు ప్రారంభం అయినది చాలా రోజుల నుండి మహిళా సంఘాల తరఫున ప్రజల తరఫున ఇబ్రహీంపట్నంలోని మండల సేవ కేంద్రంలో పలు పనుల నిమిత్తమై రావడానికి ఇబ్బంది పడుతున్న విషయాన్ని నర్సింగ్ రావు దగ్గరికి విషయాన్ని తెలియజేసిన ప్రజలు వెంటనే స్పందించి డిపో మేనేజర్ తో మాట్లాడి చొరవ చూపించిన జువ్వాడి నర్సింగరావు కు కోమటికొండాపూర్ గ్రామ ప్రజలు మహిళా సంఘ అధ్యక్షురాలు సభ్యులుప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు. ఈ బస్సును మహిళా సంఘాల అధ్యక్షురాలు బక్కూరి రాధిక ప్రారంభించారు.. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దూదిగామ్ గంగాధర్ ఇట్టేటి శ్రీనివాస్ రెడ్డి మేడికొండ రమేష్ రెడ్డి వేణు రాజు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# గోధూర్ కింగ్ టైగర్ యూత్ వినాయక మండపంలో ప్రత్యేక పూజలు



కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 1: జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం గోదురు గ్రామంలో కింగ్ టైగర్ యూత్ ఆధ్వర్యంలో వినాయకునికి ప్రత్యేక పూజలు చేశారు పూజల్లో భాగంగా కుంకుమ పూజను మహిళలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు గంట రాజ్ కుమార్ ఎదలాపురం సురేష్ అల్ల కొండ దీపక్ రఘు హరీష్ రాజేందర్ రాకేష్ శ్రీధర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# బీజేపీ నాయకులు కలెక్టర్ కు వినతి పత్రం



జగిత్యాల అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 1 జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు అధ్యక్షతన, స్థానిక ఎన్నికల నేపథ్యంలో జగిత్యాల జిల్లా పరిధిలోని సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు బీజేపీ నాయకులు, కార్యకర్తలు కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి బెజ్జరప లవన్, పట్టణ ప్రధాన కార్యదర్శులు తిరుమందాస్ సత్యనారాయణ, సంఘీ మాధవ్, సోషల్ మీడియా ఇన్చార్జి కాశెట్టి హరీష్, బీజేపీ పట్టణ అధ్యక్షులు ధర్మపురి, పులిహోర, గాజు భాస్కర్ వంటి పలువురు నాయకులు పాల్గొన్నారు.

# పదోన్నతి పొందిన ఉపాధ్యాయిని కి సన్మానం



మెట్ పల్లి అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 1 పట్టణంలోని కళానగర్ లో ఇటీవల పదోన్నతి పొందిన స్కూల్ అసిస్టెంట్ బైయాలజికల్ సైన్స్ అంకతి లింగారెడ్డిని సోమవారం న్యాయవాది అలాల శంకర్, యామపుర్ సహకార సంఘం చైర్మన్ లు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందినందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం డైరెక్టర్ గుజ్జె గంగాధర్, రాధరపు దేవదాస్, అరె రమేష్, పుప్పాల నాగేష్, అంకతి భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం లారీని అడ్డుకున్న గ్రామస్తులు



లారీని అడ్డుకున్న గ్రామస్తులు

రాయికల్ అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 1 మండలం ఒడ్డెలింగాపూర్ లో యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత నెల నుండి పాస్ బుక్స్, ఆధార్ కార్డ్ లు లైన్ లో పెట్టినా యూరియా దొరకని దుస్థితి నెలకొంది. ఆగ్రహించిన వడ్డే లింగాపూర్ రైతులు సోమవారం తాట్లవాయి గ్రామానికి వెళ్లే యూరియా లారీ లోడ్ ను అడ్డగించి నిరసన తెలిపారు. అధికారులు రెండు రోజుల్లో యూరియా లారీలోడు వడ్డే లింగాపూర్ రైతులకు మాత్రమే వస్తుందని హామీ ఇచ్చారు.

# రైతులకు యూరియా కొరత లేదన్న జిల్లా కలెక్టర్.



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి జిల్లాలో రైతులకు యూరియా ఎరువుల కొరత లేదని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్పష్టం చేశారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. జిల్లాలో అవసరమైనంత మోతాదులో యూరియా నిల్వలు ఉన్నాయని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఎరువుల దుకాణాలను ఉదయం 8 గంటలకు తెరిపిస్తున్నామని చెప్పారు. రైతులు ఒకేసారి గుంపులుగా దుకాణాలకు వెళ్లకుండా విడతల వారీగా వెళ్లి అవసరమైనంత మేరకు మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు. యూరియా కొరతపై అసత్య ప్రచారాలను రైతులు నమ్మవద్దని, జిల్లాలోని ప్రతి రైతు అవసరానికి తగ్గట్టుగానే యూరియా అందించడానికి చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ఎరువుల సరఫరా పర్యవేక్షణకు వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం కట్టుదిట్టంగా పర్యవేక్షిస్తున్నారని కలెక్టర్ తెలిపారు.

# పిప్రి రోడ్డు సమస్యను పరిష్కరించండి

ముధోల్ : అమృత్ తెలంగాణ: ముధోల్ మండలంలోని పిప్రి గ్రామానికి వెళ్లే రోడ్డు సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు సోమవారం తహసిల్దార్ శ్రీలత కు వినతిపత్రం అందజేశారు. బైంసా –బాసర జాతీయ రహదారి నుండి పిప్రి గ్రామానికి వెళ్ళే రోడ్డు మధ్యలో చిన్న పాటి వర్షం తో నీళ్ళు నిల్వ ఉంటుంటంతో ఇబ్బందులు ఎదురు అవుతున్నాయని వారు పేర్కొన్నారు. నీల్వ ఉన్న నీటి ని తొలగిస్తే కొంత మంది తమను బెదిరిస్తున్నారని గ్రామస్థులు ఆరోపించారు. తక్షణమే సమస్యను పరిష్కరించాలని వారు కోరారు.

# మూణ్ణాళ్ల మురికికాల్వలు-ప్రజల సొమ్ము గటేరు పాలు



మల్లాపూర్ అమృత్ తెలంగాణ,1 సెప్టెంబర్ , మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామం గాంధీ వాడలోని గత కొన్ని నెలల క్రితం కట్టిన డ్రైనేజీ కాలువ (గటేరు) నిన్న రాత్రి కురిసిన వర్షానికి కూలీ పోవడం జరిగింది .ఇది కట్టి ఎన్నో సంవత్సరాలు కాలేదు 2023 లో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం చేయించిన పనుల్లో ఇదీ ఒకటి . దీనికి బాధ్యత వహించాల్సింది ఎవరు? అని ప్రజలు అనుకుంటున్నారు.

అన్నిటికీ మేమున్నాం అంటూ ఫోటోలు దిగే నాయకులా?లేక ఎక్కువ లాభాపేక్షతో నాసిరకంగా కట్టిన కాంట్రాక్టర్ల ? ఎవరైనా సరే తప్పు తెలుసుకొని తొందరగా పునర్నిర్మించాలని ప్రజలు కోరుకుంటున్నారు..

అంతే కాకుండా గ్రామాల్లో పాలన స్తంభించి పోయిందని, గటేర్లు సరిగా తీయడం లేదని కొందరైతే ఎవరి ఇంటి ముందు వాళ్ళే తీసుకుంటున్నామని దోమలు ఎక్కువై రోగాల బారిన పడుతున్నామని కనీసం దోమల నివారణకు మందు స్ప్రే కూడా చేయట్లేదు. ఎవరిని అడగాలో తెలియదు తెలిసి అడిగినా,ఏమంటారో అని బయపడుతున్నామని నిజంగా బయపడుతున్నామని తక్షణమే సంబంధిత అధికారులు మేలుకొని సమస్యలు పరిష్కరించాలని ప్రజలు కోరుకుంటున్నారు

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారు ప్రజావాణిలో ఫిర్యాదు





మల్లాపూర్ ఆమృత్ తెలంగాణ సెప్టెంబర్ 1 మండలంలోని మొగిలిపేట గ్రామానికి చెందిన ఓదెల సరోజన గజానంద్ జిల్లా కలెక్టరేట్ లో జరుగుతున్న ప్రజావాణి కార్యక్రమంలో తమ సమస్యపై ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదనైన నాకు ప్రభుత్వం గుర్తించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినప్పటికీ సంబంధిత గ్రామ కార్యదర్శి ఫోటో క్యాప్చర్ చేయకుండా నేను ఇల్లు కట్టుకోకుండ అడ్డుపడుతున్నారని నా స్వంత స్థలంలో కూడా నేను ఇల్లు కట్టుకోలేకపోతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు.నీ స్థలం పై ఫిర్యాదు ఉందని చెప్తున్నారు తప్ప ఎవరూ చేశారో, ఎందుకు చేశారో కనీసం విచారణ జరపకుండా కాలయాపన చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తూ సదరు వ్యక్తులతో చేతులు కలిపి నన్ను ఇబ్బందులకు చేస్తున్నారన్నారు. గతంలో కూడా సదరు కార్యదర్శి పై కొందరు ప్రజావాణి లో ఫిర్యాదు చేశారు అయినా కూడా కార్యదర్శి తీరు మారక పోవడంపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పై అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని వే డుకుంటున్నామన్నారు

# బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో అదిలాబాద్ జిల్లా సెంటర్లో నడి ఒడ్డున సంబరాలు

## తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి



సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు చిత్రంలో తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి



సంబరం చేసుకుంటున్న కాంగ్రెస్ కార్యకర్తలు



మీడియాతో మాట్లాడుతున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పూలమాల వేస్తున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ: అసెంబ్లీ సమావేశాలలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 42%బీసీల బిల్లు ఆమోదం పొందడంపై ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబెడ్కర్ చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో రాజ్యాంగ నిర్మాత డా బిఆర్ అంబెడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. అనంతరం రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు చిత్రపటానికి పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం టపాసులు పేల్చి, మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా బోరంచు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ బిసి రిజర్వేషన్లు అమలు చేసే ఘనత కాంగ్రెస్ పార్టీకె దక్కుతుందన్నారు. 10 ఏళ్ళు అధికారంలో ఉండి కేసీఆర్ బీసీలను అనగదొక్కారని.. కేసీఆర్ చేసిన బిసి బిల్లు బిసిలకు మరణ శాసనం అయ్యిందని అన్నారు. బిసి కులఘనన చేసి పకడ్బందీగా గా బిసి బిల్లు తెచ్చి బిసిలకు రాజకీయ సుస్థిర స్థానం కల్పిస్తున్న ఘనత ప్రజా పాలన దేశానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే గార్ల ఆశయాల మేరకు ఎవరి జనాభా ప్రకారం వారి వాటా ఉండాలన్న లక్ష్యం తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. కాంగ్రెస్ శ్రేణులు ప్రజల్లోకి ఈ విషయాన్నీ విస్తృతంగా తీసుకువెళ్లి అవగాహన కల్పించాలని కోరారు. బిల్లుకు మద్దతు తెలిపిన ప్రతిపక్ష నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలుపుతూ, తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ చర్యలను సమాజం సంపూర్ణంగా స్వాగతించాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మునిగేల నర్సింగ్, మావల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల నాగరాజు, మాజీ టౌన్ అధ్యక్షులు md వసీం,మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ రహీమ్ ఖాన్, సీనియర్ నాయకులు తడిసెన వెంకట్ రెడ్డి, నలిమేల నవీన్ రెడ్డి, బండి దేవి దాస్ చారి, sk రాజ్ మహమ్మద్, కోరాటి ప్రభాకర్, మర్సకోళ్ల గౌతమ్, రేండ్ల రాజన్న, పోచారాం , ఎండి అప్సర్, సమీ ఉల్లా ఖాన్, sk అలీమ్,,sk ఫయిమ్, sk అజీజ్, MA హర్షత్, వెంకటేష్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవము



ఉద్యోగ విరమణ పొందిన ప్రధానోపాధ్యాయులు దురిశెట్టి ఏంబేరూ మానారు




సన్మానిస్తున్న  మండల విద్యాధికారి బందారి మధు.

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 1 జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం గోదురు ఎంపీపీ ఎస్ ప్రధానోపాధ్యాయులు దురిశెట్టి ఎంబేర్  మానారు ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవం నిర్వహించారు ఈ విరమణ పదవికి మాత్రమే విరమణ పదాలకు విరమణ లేదు అని మీ అక్షర జ్ఞానం స్ఫూర్తి సాహితి ఇంకా విద్యా కుసుమాలను వికసింప చేయాలని మీ శేష జీవితం ఆనందంగా ఆరోగ్యంగా ఉండాలని మీ తోటి ఉపాధ్యాయులు  విద్యార్థిని విద్యార్థులు కోరుచున్నారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బందారి మధు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు,  కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి,ని కలిసిన కుబీర్ మార్కెట్ చైర్మన్ కళ్యాణ్....



మాజీ ఎమ్మెల్యేను కలిసిన కుబీర్ మార్కెట్ కమిటీ చైర్మన్

నిర్మల్ జిల్లా  కుబీర్ సెప్టెంబర్ 1 అమృత్ తెలంగాణ కుబీర్  మండలంలోని బెల్గాం గ్రామం వద్ద మరియు మార్లగొండ తండా బ్రిడ్జి మరియు వీరాగావ్ రోడ్డు మరియు వివేకానంద స్టాచ్చు నుండి వెటర్నరీ హాస్పిటల్ వరకు గల ప్రధాన రహదారి వివిధ గ్రామాలకు వెళ్లడానికి రోడ్డు మార్గం అధిక వర్షాల వలన దెబ్బ తినడం జరిగింది వాటి యొక్క మరమ్మతులు కూడా నిధులు మంజూరు అయేలా చూడాలని కోరడం జరిగింది. పంటల గురించి సోయా,పత్తి బాగా దెబ్బతిన్నాయని ఈ విషయాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి  తుమ్మల నాగేశ్వరరావు, కు తెలపాలని కోరడం జరిగింది. అలాగే దెబ్బతిన్న రోడ్ల గురించి తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,కిలి తెలపాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కళ్యాణ్,               ఏఎంసీ డైరెక్టర్ రాథోడ్ ఆరుణ్ పాల్గొన్నారు

## మా అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్, ను పరమర్శించిన మాజీ జెడ్పి చైర్మన్ లోలం శ్యాంసుందర్....



పరమర్శిస్తున్న మాజీ జెడ్పి చైర్మన్ లోలం శ్యాంసుందర్

నిర్మల్ జిల్లా లోకేశ్వరం సెప్టెంబర్ 1 అమృత్ తెలంగాణ లోకేశ్వరం మండలంలోని ధర్మోరా గ్రామానికి చెందిన అమ్మ నాన్న ఫౌండేషన్ వ్యవస్థాపకులు యం ఆంజనేయులు వాళ్ల మాతృమూర్తి మరణించిన విషయం తెలుసుకున్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్, సోమవారం రోజు పరామర్శించారు, ఆయన వెంట PACS చైర్మన్ రత్నాకర్ రావు, మాజీ ఎంపీపీ భోజన్న బిఆర్ఎస్ మండల కన్వీనర్ శాంసుందర్ ,  బి ఆర్ ఎస్ సోషల్ మీడియా మండల కన్వీనర్ బండి ప్రశాంత్, మాజీ ఎంపిటిసి దత్తు పటేల్, నాయకులు గంగయ్య,ప్రకాష్, అనిల్ ఉన్నారు

## పేకాట రాయుళ్ల పట్టివేత... ముందస్తు సమాచారంతో పట్టుకున్న ఎస్ఐ గణేష్...

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి సెప్టెంబర్ 1 అమృత తెలంగాణ నర్సాపూర్ జి మండలంలో అర్ధరాత్రి కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారన్న  ముందస్తు సమాచారంతో నర్సాపూర్ జి ఎస్ఐ గణేష్, తన సిబ్బందితో పేకాట ఆడుతున్న 9 మంది వ్యక్తులను  పట్టుకొనగా వారి వద్ద మొత్తం రూపాయలు 59,950 మరియు 9 సెల్ ఫోన్ లను స్వాధీనపరచుకొని  పేకాట ఆడుతున్న 9 మంది వ్యక్తులపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టినారు.

## బోరిగాంలో ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధం

ముధోల్ : అమృత్ తెలంగాణ: ముధోల్  మండలంలోని బోరిగాం గ్రామానికి చెందిన లక్ష్మి అనేమహిళ ఇంటికి సోమవారం ఉదయం ప్రమాదవశాత్తుగా నిప్పు అంటుకోని ఇల్లు దగ్ధమైంది. స్థానికులు కథనం ప్రకారం  తన ఉన్న ఇంట్లోని దేవుళ్ళ కు దీపం ముట్టించి ఇతర గ్రామానికి బాధితురాలు బయలుదేరింది.

## కాంగ్రెస్ పార్టీలో కి బిజెపి నాయకుల చేరికలు......,.

### కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆవేనించిన పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి....



బిజెపి నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆవేనించిన పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి,

నిర్మల్ జిల్లా సెప్టెంబర్ 1 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా కేంద్రం లోని, కాంగ్రెస్ నాయకులు, మాజీ నిర్మల్ జిల్లా జడ్పీటీసీ ల ఫోరమ్ అధ్యక్షులు పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, సమక్షంలో సారంగాపూర్ మండలం లోని బోరిగం  తండా గ్రామ నికి చెందిన 10మంది బీజేపీ పార్టీ నుండి హనుమాన్ తండాకు చెందిన పవర్ రాజేష్ ఆధ్వర్యంలో కాంగ్రె స్ పార్టీ లో చేరినారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆధ్వర్యంలో ప్రజల కొరకు ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయింది. ఇచ్చిన మాట ప్రకారం  హామీలను నెరవేరస్తున్నది. రాష్టంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజలకు న్యాయం జరుగుతుంది. అని అన్నారు. నిరు పేదల ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, గృహ జ్యోతి, మహిళల కు ఉచిత బస్ సౌకర్యం కల్పించిన ముఖ్య మంత్రి కి, ఎప్పుడు రుణ పడి ఉంటాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పవర్ రాజేష్,రాజు, విజెస్, కాంగ్రెస్ పార్టీ లో చేరిన వారు ప్రహ్లద్, రాథోడ్ రామారావు, నాయక్ తదితరులు పార్టీ లో చేరినారు.

## ఖైరతాబాద్ గణనాథునికి ఎమ్మెల్యే పాయల్ శంకర్ పూజలు



అమృత్ తెలంగాణ హైదరాబాద్ న్యూస్ రాష్ట్రంలోనే ఎత్తైన ఖైరతాబాద్ గణనాథునికి ఆదిలాబాద్ జిల్లా బీజేపీ ఎమ్మెల్యేలు ప్రత్యేక పూజలు చేశారు. వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సోమవారం భారీ గణనాథున్ని ఎమ్మెల్యే లు పాయల్ శంకర్  హరీష్ బాబు  రామారావు పటేల్ ధన్పాల్ సూర్యనారాయణ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మండప నిర్వాహకులు ఎమ్మెల్యేలను శాలువా మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలకు ఖైరతాబాద్ గణనాథుడు దేశంలోనే ప్రత్యేక ఆకర్షణగా నిలవడం మన హిందూ ధర్మ సంస్కృతికి నిదర్శనమని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ప్రతి ఒక్కరూ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా, ఆనందోత్సవల మధ్య జరుపుకోవాలని పిలుపునిచ్చారు. యువత హిందూ ధర్మ పరిరక్షణకై ఇలాంటి హైందవ ధర్మ కార్యక్రమాలను నిర్వహించడంలో ముందుకు రావాలన్నారు.

## వినాయక నిమజ్జనం శాంతి భద్రతులుగా జరగాలని పోలీస్ వారి సూచనలు.




అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 1 కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో సెప్టెంబర్ 6న జరగబోయే గణేష్ నిమజ్జనం సందర్భంగా, శాంతిభద్రతల పరిరక్షణకు కోరుట్ల సిఐ బి. సురేష్ బాబు, ఎస్ఐ ఎం. చిరంజీవి ఆధ్వర్యంలో పీస్ కమిటీ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా, నిమజ్జనం రోజున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, అందరూ ప్రశాంతంగా పండుగ జరుపుకోవాలని, ఇతర మతాలను కించపరచవద్దని, సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను నమ్మవద్దని, అనుమానాస్పద విషయాలను పోలీసులకు తెలియజేయాలని సీఐ సూచించారు. ఈ సమావేశంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ మతాల పెద్దలు పాల్గొన్నారు.

## ప్రముఖ సింగర్ సీతక్క కుబీర్ రాక... మధురమైన గీతాలతో భక్తులను ఆలరించిన సింగర్....

**శర్వాణి నృత్యశాల విద్యార్థుల భరతనాట్య ప్రదర్శన అద్భుతం:.....**
**ఆహ్వానించిన వారు శ్రీ విఠలేశ్వర మందిర ఆలయ కమిటీ, సమస్త గ్రామ ప్రజలు:.....**
**ప్రముఖ కళాకారులను కుబీర్ గ్రామానికి విచ్చేసేటట్టు చేసిన SJWHRC రాష్ట్ర ప్రతినిధి డాక్టర్ సాప పండరిని ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసిన ఆలయ కమిటీ సభ్యులు:......**



పార్వతీ పరమేశ్వర రూపంలో సాప ధరణి శ్రీ, సాత్విక



ఆధ్యాత్మికమైన పాటలను ఆలపిస్తున్న ప్రముఖ సింగర్ సీతక్క



పోలీస్ డిపార్ట్మెంట్లో హోంగార్డుగా పనిచేస్తున్న సీతక్క

నిర్మల్ జిల్లా కుబీర్ సెప్టెంబర్ 1 అమృత తెలంగాణ కుబీర్ గ్రామంలోని ప్రాచీన ఆలయమైన శ్రీ విఠలేశ్వర మందిరం నందు గల వరసిద్ధి వినాయకుని రాత్రి దర్శించుకుని, ''''''అనంతపురం ముద్దుబిడ్డ ప్రముఖ సింగర్ సీతక్క""""అద్భుతమైన పాటలు పాడి భక్తులకు మంత్రముగ్ధులను చేశారు. ఒక ప్రక్క పోలీసు డిపార్టుమెంటులో విధులు నిర్వహిస్తూనే, మరోపక్క సామాజిక మార్పులకై, ప్రజలలో చైతన్యంకై ఆధ్యాత్మిక పాటలను, జానపద పాటలను పాడి శ్రోతల మనసును దోచుకున్నారు. రఘుకుల తిలకా రారా.......



సింగర్ సీతక్కకు సన్మానిస్తున్న శ్రీ విట్టలేశ్వర ఆలయ కమిటీ అధ్యక్షులు, సభ్యులు, గ్రామస్తులు

నిన్నెత్తుకొని ఆడగలరా...... కోసల రామారావు...... కౌసల్యా రామ రారా అంటూ, తొమ్మిది ఏ నెలలో మోసినాది ఊపిరి నీకు ఊదినాది...... ఉత్తగానే ఊడిపడలేదు ఉత్తుత్త కొడకా పురిటి బాధలు నువ్వు పడలేదు! అంటూ తల్లిదండ్రులు వారి పిల్లల కోసం పడే శ్రమ గురించి,కనే కళ్ళల గురించి, పిల్లలు తక్షణమే చేయవలసిన కర్తవ్యాల గురించి చక్కని పాటలను పాడి అందరినీ ఉత్తేజపరిచారు. మన ముందు కనిపించే తల్లి,తండ్రి, గురువులు నిజమైన దేవుళ్ళని తెలుపుతూ తన గురువైన డాక్టర్ సాప పండరి, పాదాలను నమస్కరించి, సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలని తెలియజేసింది.  అదే విధంగా శ్రీ శార్వాణి నృత్యశాల నిర్వాహకురాలు మియాపురం శ్రీవాణి మరియు విద్యార్థుల బృందం అద్భుతంగా భరతనాట్య ప్రదర్శన చేసి, చూపరులకు ఆకట్టుకున్నారు.  ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ పెంటాజి గురు స్వామి మాట్లాడుతూ సింగర్ సీతక్క, మియాపూర్ శ్రీవాణి గార్లు మళ్లీ మళ్లీ మా గ్రామానికి విచ్చేసి మీ సేవలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సింగర్ సీతక్కను, మియాపురం శ్రీవాణిని , డాక్టర్ సాప పండరిని శాలువాలతో ఘనంగా ఆలయ కమిటీ అధ్యక్షులు డాక్టర్ పెంటాజి, ఉపాధ్యక్షులు సూది రాజన్న, కమిటీ సభ్యులు, గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు. కళాకారులైన సింగర్ సీతక్కను, మియాపురం శ్రీ వాణి గార్లను కుబీర్ గ్రామానికి విచ్చేసేటట్టు చేసిన %ాజీఔ=జ% రాష్ట్ర ప్రతినిధి డాక్టర్ సాప పండరికి ప్రత్యేక కృతజ్ఞతాభివందనములు తెలియజేశారు.

## తానూర్ లో ముధోల్ నియోజకవర్గ ఉద్యమకారుల చరిత్ర పుస్తక పరిచయ కార్యక్రమం..పాల్గొన్న తెలంగాణ పోరాట ఉద్యమకారులు......





ముధోల్ నియోజకవర్గం ఉద్యమకారుల చరిత్ర పుస్తకం పరిచయ కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యమకారులు

నిర్మల్ జిల్లా  తానూర్ సెప్టెంబర్ 1 అమృత్ తెలంగాణ తానూర్  మండల కేంద్రంలోని వాగ్దేవి విధ్యనికేతన్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ ఉద్యమకారుల చరిత్ర పుస్తక పరిచయ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా పాల్గొన్న తెలంగాణ ఉ ద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ముష్కం. రామకృష్ణ గౌడ్   మాట్లడుతూ మనం ఏ లక్ష్యం కోసం ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమాలు చేశామో ఆ దిశగా ముందుకు వెళ్లాలి అనీ పిలుపునిచ్చారు.బోసి గ్రామంలోమరియు తానూర్ మండలములో జరిగిన ఉద్యముగురించి విపులంగా తెలియజేశారు .తెలంగాణ రాష్ట్ర ఉద్యమం నీళ్ళు, నిధులు, నియామకాల కోసం జరిగింది అని ఆయన అన్నారు. విద్యార్థులు బాగా చదివి మీరు అనుకున్న లక్ష్యానికి చేరాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పుస్తక రచయిత జాదవ్ పుండ్లిక్ రావ్ పాటిల్,పాఠశాల డైరెక్టర్ అరవింద రెడ్డి ,కరస్పాండెంట్ అవినాష్ , మేనేజ్మెంట్ సభ్యులు సుమలత, ప్రిన్సిపాల్ ఉషాకిరణ్మై,ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధానకార్యదర్శి చాకేటి లస్మన్న,తెలంగాణ విద్యావంతుల వేదిక నాయకులు సతీష్, రాజారెడ్డి, హట్టేరావు లక్ష్మణ్,తెలంగాణ ఉద్యమకారులు డాక్టరు రాజు, చంద్రకాంత్, షేక్ షకీల్,ఉ పాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## బాసర మండలంలోని కిరుగుల్ కే, కీర్గుల్ బి గ్రామంలో పర్యటించిన మాజీ శాసనసభ్యులు శ్రీజీ విట్టల్ రెడ్డి





రైతులకు అండగా ఉంటాం ధైర్య పడవద్దు మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి

నిర్మల్ జిల్లా బాసర సెప్టెంబర్ 1 అమృత్ తెలంగాణ బాసర మండలంలోని కీర్గుల్ కే, కీర్గుల్ బి గ్రామం లో ఇటీవల అతి భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలను, రోడ్లను పరిశీలిస్తున్న ముధోల్ మాజీ ఎమ్మెల్యే జీ. విఠల్ రెడ్డి, రైతులు ఎవరు అధైర్య పడొద్దు  ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుంది అని అన్నారు. ఈ విషయాన్ని ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి  నిర్మల్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు లి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు ఉన్నారు

# వినాయక నిమజ్జనం పై సమీక్ష





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : వినాయక చవితి ఉత్సవ శాంతియుత కమిటి సమావేశం వినాయక నిమజ్జనం పై ఫీస్ కమిటి సభ్యులు, సంబధిత జిల్లా అధికారులతో సోమవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ లు కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ లు మాట్లాడుతూ ఈ నెల 4, 6 తేదీలలో 9వ రోజు, 11వ రోజు నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా సంబంధిత శాఖలన్నీ సమగ్ర సమన్వయంతో ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులు ఆదేశించారు.

బాధ్యతాయుత ఏర్పాట్లు:

నిమజ్జన కార్యక్రమంలో ఎక్కడా అవాంచనీయ సంఘటనలు జరగకుండా, పూర్తి జాగ్రత్తలు, భద్రతా చర్యలు, అవసరమైన ఏర్పాట్లు పాటించాలని సూచించారు.

కార్యక్రమం పూర్తయ్యేంతవరకూ అధికారులంతా హై అలర్ట్ లో ఉండాలని తెలిపారు.

మున్సిపల్, పంచాయితీ, R&B, ఎక్సైజ్, విద్యుత్ శాఖలు - సంబంధిత మరమ్మత్తు పనులు, రహదారులపై గుంతలు పూడ్చడం, వాటర్ , విద్యుత్ సదుపాయాలు పర్యవేక్షించడం., మండపాల వద్ద ప్రత్యేక శ్రద్ధ, శుభ్రత, భద్రతా చర్యలపై కంట్రోల్. ఏర్పాట్లు పకడ్బందీగా ఏర్పాటు చేయాలని అన్నారు.

ఎక్సైజ్ శాఖ 9 వ, 11వ రోజులలో మద్యం దుకాణాలు పూర్తిగా మూసివేయాలని ఎక్కడా కూడా తెరవకుండా, ఎక్సైజ్ అధికారులు పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.

భద్రతా ఏర్పాట్లు క్రేన్లు, గజ ఈతగాళ్లు, అవసరమైతే NCC టీమ్, అపర్ మిత్ర టీమ్ లను రంగంలోకి దించేందుకు సిద్ధంగా ఉంచాలని సూచించారు. క్రేన్ ఆపరేటర్లకు ముందుగానే హెల్త్ చెకప్ చేయించాలని, వారి లిస్టును అధికారులకు సమర్పించాలని, షిఫ్ట్ వారీగా ఆర్డర్లు జారీ చేయాలని తెలిపారు. ఆల్టర్నేట్ డ్రైవర్లను కూడా సిద్ధంగా ఉంచాలని సూచించారు.

మొబైల్ టీమ్ చర్యలు:

అన్ని మండపాల వద్ద మొబైల్ టీమ్ తిరుగుతూ పర్యవేక్షణ జరుపుతుందని తెలిపారు.ప్రత్యేకించి జిల్లా ప్రజలు, భక్తులు శాంతియుతంగా సహకరించాలని, అధికారులతో కలిసి సహకరించాలని కోరారు. అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో సమన్వయం తో పనిచేసి ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం ప్రక్రియ విజయవంతం చేయాలనీ అన్నారు. ఈ సందర్భంగా , ఉత్సవాల నిర్వహణకు జిల్లా యంత్రాంగం తరపున పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని, రోడ్ల మరమ్మతులు, శోభాయాత్రకు అడ్డంకిగా ఉండే చెట్ల కొమ్మలను తొలగించడం జరుగుతుందని, భద్రతాపరమైన చర్యలకు జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందనీ అన్నారు వినాయక నిమజ్జనోత్సవం సందర్భంగా ప్రమాదాలు జరుగకుండా ఉండేందుకు విగ్రహాలు నిమజ్జనం చేసే ప్రక్రియను ఆద్యంతం అధికారులు పర్యవేక్షణ జరపాలని, గజ ఈతగాళ్ల ను అందుబాటులో ఉంచుతూ క్రేన్, లైటింగ్ వ్యవస్థ, అత్యవసర వైద్యం, అంబులెన్స్, తాగునీరు, బారికేడ్స్ , ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, టాయిలెట్స్, పారిశుధ్యం వంటి చర్యలు ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విగ్రహాల ఊరేగింపు సమయంలో శోభాయాత్రలో పాల్గొనే వాహనాల్లో ఎటువంటి యాంత్రిక సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని, నిమజ్జన యాత్ర కొనసాగే ప్రాంతాలలో రోడ్లకు ఇరువైపులా కిందికి వేలాడే కరెంటు తీగలు, వంగి ఉన్న చెట్ల కొమ్మలు వంటివి ఏవైనా అడ్డంకులు ఉంటే వాటిని తొలగించాలని, ప్యాచ్ వర్క్ చేపట్టి రోడ్లపై ఏర్పడిన గుంతలను మూసివేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చెరువులు, పరీవాహక ప్రాంతాల వద్ద సరిపడా సంఖ్యలో క్రేన్ లను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అగ్నిమాపక శాఖ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గణేష్ ఉత్సవాలు సందర్భంగా మద్యం విక్రయాలు జరుగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులకు సూచించారు. ప్రజలు ఎలాంటి అపోహలు, వదంతులను నమ్మకూడదని, ఎక్కడైనా ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే పోలీసుల దృష్టికి తేవాలని, ప్రతి ఒక్కరు సంయమనం పాటిస్తూ ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని ఎస్పీ సూచించారు. గణేష్ వేడుకలు ప్రశాంతంగా జరిగేందుకు అందరి సమన్వయం తో విజయవంతం చేయాలని , ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో, డీఎస్పీ జీవన్ రెడ్డి, ట్రైనీ కలెక్టర్ సలోని, %తీసశీ% స్రవంతి, జిల్లా అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ ఆశయాలు నెరవేరుతున్నాయి : బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్

సిరికొండ మండల కేంద్రంలో మరియు పొన్న ఎక్స్ రోడ్ వద్ద ఆడే గజేందర్ ఆధ్వర్యంలో సంబరాలు



సీఎం రేవంత్ రెడ్డి పాలాభిషేకం నిర్వహిస్తున్న ఆడే గజేందర్



సిరికొండ మండలంలోని కాంగ్రెస్ పార్టీలో ఆడే గజేందర్ సమక్షంలో బీ ఆర్ ఎస్ నుండి కాంగ్రెస్ లో భారీగా చేరికలు

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ : రిజర్వేషన్ల అమలుకోసం 50 శాతం నిబంధన ఎత్తివేస్తూ బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్, ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ చర్యలను సమాజం సంపూర్ణంగా స్వాగతించాలని ఆయన తెలిపారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు తీసుకున్న ఈ చర్య పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు బీసీలకు వారివాటా ప్రకారం రాజకీయ అవకాశాలు కల్పించాలని మొదటి నుంచి ఆకాంక్షిస్తున్న ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆశయాలు తెలంగాణలో నెరవేరబోతున్నాయని, ఇది చాలా మంచి పరిణామమని ఆడే గజేందర్ అన్నారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే సారథ్యంలో ఈ బీసీ రిజర్వేషన్లు దేశవ్యాప్తంగా అమలు అయ్యేలా తెలంగాణ నుండి అడుగులు పడతాయని, కాంగ్రెస్ పార్టీ దీని కోసం కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



హాజరైన జిల్లా అధికారులు



ప్రజల నుండి ఆర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని, ప్రజల ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ప్రతి ప్రజావాణి దరఖాస్తును పరిశీలించి తక్షణమే పరిష్కరించాలన్నారు., మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించాలి అని కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి అనంతరం కలెక్టర్ సమీక్షిస్తూ, అధికారులు వరద సమయంలో తీసుకున్న తగు చర్యలను ప్రశంసిస్తూ, ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అదనంగా, వరద నష్ట నివేదికలు సిద్ధం చేయడం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచడం, ప్రధానమంత్రి ఆవాస్ యోజనకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక సర్వేను త్వరితగతిన పూర్తి చేయడం, వనమహోత్సవంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేయడం, ప్రభుత్వ బడులను ఎప్పటికప్పుడు పరిశీలించి తక్షణ చర్యలు ఈ ప్రజావాణి లో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎద అందాలతో రామ్ చరణ్ హీరోయిన్ రచ్చ



బాలీవుడ్ నటి ఈషా గుప్తా గ్లామర్ సెన్సేషన్ గా మారిన విషయం తెలిసిందే. సోషల్ మీడియాలో హాట్ అండ్ బోల్డ్ అందాలను వడ్డిస్తూ క్రేజ్ సంపాదించుకుంది. నటిగానే కాకుండా స్పెషల్ సాంగ్స్ కూ కేరాఫ్ అడ్రస్ గా మారింది ఈ ముద్దుగుమ్మ రామ్ చరణ్ తేజ్ నటించిన వినయ విధేయ రామ చిత్రంలో స్పెషల్ అపియరెన్స్ తో ఈ భామ తెలుగు ఆడియెన్స్ ను అలరించింది. ఈ స్పెషల్ సాంగ్ లో ఈషా అందాల బోరతకు కుర్రకారు ఫిదా అయ్యారు. నిజం చెప్పాలంటే ఈ హార్ట్ పాప గ్లామర్ షో చూస్తే తట్టుకోవడం కష్టమే. అందాలను విందు చేయడంలో ఈషా స్టైలే వేరు. న్యూడ్ గా కనపడటం ఈషాకు కొత్తేమీ కాదు. టూ పీస్..బికినీ.. అర్థనగ్న- నగ్న పోజులు అంటూ ఎప్పటికప్పుడూ హాట్ టాపిక్ గా మారుతోంది. అయితే తాజాగా ఈ భామ తన కొత్త గ్లామర్ పిక్స్ ను అభిమానులతో పంచుకుంది. బ్లాక్ అండ్ వైట్ కలర్ ఫొటోస్ ను షేర్ చేసింది. ఇందులో ఈషా బ్లాక్ డ్రెస్ లో కనువిందు చేసింది. క్లీవేజ్ షో ట్రీట్ ఇచ్చింది. ఉప్పొంగే ఎద అందాలను చూపిస్తూ యూత్ కు ఈ చలికాలంలో వేడి పుట్టించింది. వారి హృదయాలను పిండేసింది. ఇక ఈ ఫొటోస్ కు స్టార్ డస్ట్ నైట్స్ అంటూ క్యాప్షన్ జోడించింది. ఇంకా ఆ నడుము సొగసు చూపిస్తున్న విధానం మైండ్ బ్లోయింగ్. అలా తన క్లీవేజ్ అందాలతో కుర్రకారుని మరోసారి కట్టిపడేసింది. ఇక ఇది చూసిన నెటిజన్స్ ఆగుతారా... ఆమె కామెంట్ బాక్స్ లో ఫైర్ గుర్తులతో నింపేశారు. కొంత మంది హార్ట్ ల వర్షం కురిపించారు. ఇక మరికొంత మంది సూపర్ గా సెక్సీగా ఉన్నారు అంటూ కామెంట్స్ పెడుతున్నారు. ఇక ఈ ముద్దుగుమ్మ కెరియర్ విషయానికొస్తే.. మోడల్ గా స్టార్ట్ చేసి ప్రస్తుతం బాలీవుడ్ హీరోయిన్ గా కెరీర్లో రాణించడానికి ప్రయత్నాలు చేస్తుంది. అయితే ప్రస్తుతం సరైన సినిమాలు లేక ఒకటి రెండు చిత్రాల్లో నటిస్తోందిగానీ.. గతంలో వరుస హిందీ చిత్రాల్లో నటించి కుర్రకారును తనవైపు తిప్పుకుంది. సినిమాలే కాకుండా ఈషా టీవీషోల్లోనూ పాల్గొంటుంది. అలాగే వెబ్ సిరీస్ లలోనూ నటిస్తోంది. 2020 రిజెక్ట్ ఎక్సో వెబ్ సిరీస్ లోకి అడుగుపెట్టింది.

# వారం గ్యాప్‌లో ఆమె జాతకం తేలిపోనుంది!



టాలీవుడ్‌లో సుధీర్ బాబుతో కలిసి 'ఎస్ఎంఎస్' సినిమాలో నటించి తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ రెజీనా కాసాండ్రా. టాలీవుడ్‌లో సుధీర్ బాబుతో కలిసి 'ఎస్ఎంఎస్' సినిమాలో నటించి తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ రెజీనా కాసాండ్రా. తక్కువ సమయంలోనే తెలుగు, తమిళ్, కన్నడంలో ఎక్కువ సినిమాలు చేసిన ముద్దుగుమ్మగా నిలిచింది. రెజీనా టాలీవుడ్‌లో ఒకానొక సమయంలో యంగ్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా నిలిచింది. పలువురు టాలీవుడ్ యంగ్ స్టార్ హీరోలతో సినిమాల్లో నటించింది. కానీ స్టార్ హీరోలతో కలిసి నటించే అవకాశం ఈ అమ్మడికి దక్కలేదు. దాంతో స్టార్ హీరోయిన్ ఇమేజ్ సొంతం చేసుకోకుండానే టాలీవుడ్‌లో మీడియం రేంజ్ హీరోయిన్‌గా నిలిచింది. స్టార్ హీరోల సినిమాల్లో నటించే అవకాశాలు దక్కకున్నా వచ్చిన ఆఫర్లను సద్వినియోగం చేసుకుంటూ కెరీర్‌లో ముందుకు సాగుతుంది. 100కోట్ల డిజాస్టర్ తరువాత మరో లక్కీ ఛాన్స్? ఇండస్ట్రీలో అడుగు పెట్టి దాదాపు 20 ఏళ్లు అవుతుంది. రెజీనా రెండు మూడు హిందీ సినిమాలు చేసినప్పటికీ పెద్దగా గుర్తింపు తెచ్చి పెట్టలేదు. సౌత్ సినిమాల్లో ఇప్పటికే ఒక స్థాయిలో గుర్తింపు ఉన్న ఈ అమ్మడు బాలీవుడ్‌లో మరోసారి గుర్తింపు కోసం ప్రయత్నాలు చేస్తుంది. రెజీనా త్వరలో రెండు హిందీ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో బాలీవుడ్ సీనియర్ స్టార్ నటుడు సన్నీ డియోల్ నటించిన 'జాట్' సినిమా విడుదలకు సిద్ధం అయింది. ఆ సినిమాలో రెజీనా కీలక పాత్రలో కనిపించబోతుంది. ఏప్రిల్ 24న జాట్ సినిమా బాలీవుడ్ ప్రేక్షకుల ముందుకు రాబోతున్న నేపథ్యంలో రెజీనా ఆసక్తిగా ఎదురు చూస్తోంది. పాసయినట్లేనా.. జాట్ సినిమాతో పాటు రెజీనా హిందీలో మరో పెద్ద హీరోతో కలిసి నటించింది. సూపర్ హిట్ అయిన కేసరి సినిమా ఫ్రాంచైజీలో రాబోతున్న అక్షయ్ కుమార్ 'కేసరి చాప్టర్ 2' సినిమాలో రెజీనా నటించిందనే వార్తలు వస్తున్నాయి. ఇప్పటి వరకు చిత్ర యూనిట్ సభ్యులు ఆ విషయాన్ని అధికారికంగా ప్రకటించలేదు. కానీ రెజీనా పాత్రను సస్పెన్స్‌గా ఉంచుతున్నారని తెలుస్తోంది. స్వతంత్ర్య ఉద్యమ సమయంలో జరిగిన జలియన్ వాలాబాగ్ ఊచకోత బాధితుల కోసం పోరాడిన న్యాయవాది, కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు సి శంకరన్ నాయర్ జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమాను రూపొందించారు. సి శంకరన్ నాయర్ భార్య పాత్రలో రెజీనా కనిపించబోతుంది అనే వార్తలు వచ్చాయి. కేసరి 2 సినిమాను ఏప్రిల్ 18న ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు ఏర్పాట్లు జరిగాయి.

# 100కోట్ల డిజాస్టర్ తరువాత మరో లక్కీ ఛాన్స్?



సౌత్‌లో నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటిగా గుర్తింపు పొందిన కీర్తి సురేష్‌కు బాలీవుడ్ ఎంట్రీ పెద్ద నిరాశను మిగిల్చింది. సౌత్‌లో నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటిగా గుర్తింపు పొందిన కీర్తి సురేష్‌కు బాలీవుడ్ ఎంట్రీ పెద్ద నిరాశను మిగిల్చింది. అట్లీ దర్శకత్వం వహించిన తమిళ బ్లాక్‌బస్టర్ 'తెరి' ఆధారంగా తెరకెక్కించిన హిందీ చిత్రం బేబీ జాన్. అయితే ఈ సినిమా ద్వారా ఆమె హిందీ పరిశ్రమలోకి అడుగుపెట్టింది. ఇందులో ఆమెకు వన్ ఆఫ్ ది లీడ్ పాత్రే అయినా, సినిమా ఫెయిల్యూర్‌తో పాటు ఆమె నటన కూడా విమర్శలు ఎదుర్కొంది. వరుణ్ ధవన్, జాకీ ష్రాఫ్ లాంటి స్టార్‌లతో కూడిన భారీ బడ్జెట్ మూవీ అయినా, కేవలం రూ.39.28 కోట్లే వసూలు చేయడం అందరికి షాక్ ఇచ్చింది. ఇక దాదాపు రూ.160 కోట్ల బడ్జెట్ ఉన్న ఈ చిత్రానికి భయంకరమైన లాస్ కలిగించింది. ముఖ్యంగా కీర్తి సురేష్ పోషించిన డాక్టర్ మీర వర్మ పాత్ర ప్రేక్షకులలో ఎమోషనల్ కనెక్షన్ రాకపోవడం గమనార్హం. ఆమె నటనపై కూడా విమర్శలు వచ్చాయి. మహానటితో మెప్పించిన ఆమె ఈ సినిమాలో మెరుగ్గా కనిపించలేదన్న అభిప్రాయం స్పష్టంగా వ్యక్తమైంది.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# తమిళ్ పీరియాడిక్ డ్రామాలో మృణాల్ కు క్రేజీ ఆఫర్!



దుల్కర్ సల్మాన్ తో హను రాఘవపూడి తెరకెక్కించిన ఎపిక్ లవ్ స్టోరీ 'సీతారామం'. 'యుద్ధం తో రాసిన ప్రేమకథ' అనే క్యాప్షన్ తో విడుదలైన ఈ మూవీ సంచలన విజయాన్ని సొంతం చేసుకోవడమే కాకుండా విమర్శకుల ప్రశంసల్ని సైతం సొంతం చేసుకుని బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లని రాబట్టింది. ఈ మూవీతో టాలీవుడ్ కు పరిచయమైన బాలీవుడ్ బ్యూటీ మృణాల్ ఠాకూర్ సీత పాత్రలో ఒదిగిపోయి నటించిన తీరు ప్రతీ ఒక్కరి హృదయాన్ని స్పృశించింది. దీంతో టాలీవుడ్ ప్రేక్షకుల హృదయాల్లో మృణాల్ సీతగా మారిపోయింది. ఈ మూవీ తరువాత భారీ క్రేజ్ ని దక్కించుకున్న మృణాల్ ఠాకూర్ ప్రస్తుతం నేచురల్ స్టార్ నాని కథానాయకుడిగా కొత్త దర్శకుడు తెరకెక్కిస్తున్న మూవీలో నటిస్తోంది. సెలెక్టీవ్ గా సినిమాలు చేస్తూ తన ప్రత్యేకతని చాటుకుంటున్న ఈ మరాఠీ సోయగం తాజాగా తమిళంలో తెరకెక్కుతున్న క్రేజీ పాన్ ఇండియా మూవీలో నటించే అవకాశాన్ని దక్కించుకున్నట్టుగా తెలుస్తోంది. టీవీ సీరియల్స్ తో నటిగా కెరీర్ ప్రారంభించిన మృణాల్ హీరోయిన్ గా భిన్నమైన పాత్రల్లో మాత్రమే నటించాలని కోరుకుంటోందట. అందులో భాగంగానే విభిన్నమైన పాత్రలకు కథలకు మాత్రమే గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నట్టుగా తెలుస్తోంది. ఇందులో భాగంగానే తమిళ హీరో సూర్యతో 'సిరుతై' శివ కెరీర్ లోనే అత్యంత భారీ బడ్జెట్ తో పీరియాడిక్ నేపథ్యంలో తెరకెక్కిస్తున్న మూవీకి మృణాల్ ఠాకూర్ తాజాగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుగా తెలిసింది. స్టూడియో గ్రీన్ యువీ క్రియేషన్స్ బ్యానర్ పై కె.ఇ. జ్ఞానవేల్ రాజా ఈ మూవీని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ దశలో వున్న ఈ మూవీలో హీరోయిన్ గా బాలీవుడ్ బ్యూటీ దిషా పటాని నటిస్తోంది. అయితే మరో కీలక పాత్రలో మృణాల్ ఠాకూర్ ని ఎంపిక చేసుకున్నారట. ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ లకు సంబంధించిన కీలక ఘట్టాల్లో మృణాల్ కీలకంగా కనిపించనుందని తెలుస్తోంది. రీసెంట్ గా దర్శకుడు శివ చెప్పిన స్టోరీ నచ్చడంతో మృణాల్ ఈ ప్రాజెక్ట్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుగా తెలిసింది. ఫిబ్రవరి నుంచి ప్రారంభం కానున్న కొత్త షెడ్యూల్ లో మృణాల్ సెట్ లోకి ఎంటర్ కానున్నట్టుగా తెలిసింది. దేవి శ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ మూవీకి వెట్రి సినిమాటోగ్రఫీని అందిస్తున్నారు. హీరో సూర్య ఈ మూవీలో విభిన్నమైన గెటప్ లలో కనిపించి అబ్బుర పరచనున్నాడని తెలిసింది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com